దమ్ము, దగ్గు, కడుపు నొప్పులకు
ఆస్పత్రి డా॥ పి. భీమారావు 4-5-55 కొత్త గుంటివెను
కోటిదర్వాజ-సుల్తాన్ బజార్, హైదరాబాదు.
(1) పాత ఉబ్బసము, దమ్ము, దగ్గు, గుండెనొప్పులు;
(2) కడుపునొప్పుల, కడుపులో పుండ్లతోనవో సమస్త శూలల
పరిణామ శూలల 4 వారములలో ఉత్తమ సిద్ధౌషధ చికిత్సనే
గ్యారంటీగా, పూర్తిగా, తిరిగి ఎప్పటికీ లేవకుండా కూదర్చబడును.
ఆవాబులకు మీ అడ్రసుతో పోస్టు కవరు పంపండి.
(Khan & Sons)

Regd No H-634

4 పేజీలు 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad

దీపావళి సందర్భంగా పెన్నుల ధరలు తగ్గించబడినవి
అందంగాను, మృదువుగాను వ్రాసే పెన్నులకు
పెన్ కార్నర్
కాజ్‌మహల్ హోటల్ ఎదురుగా
సుల్తాన్ బజార్, హైదరాబాద్
బంగారుపాళీలకు తిరిగి పాయింట్‌ను వేయడం మా ప్రత్యేకత
ఏజంట్లు: గోతీ పెన్స్‌కు
డీలర్స్: పార్కర్, షెఫర్స్, పెలికాన్,
మాంట్ బ్లాంక్, పైలట్
అన్ని రకాల రిపేర్లు చేయబడును.

సంపుటి 4 హైదరాబాద్, గురువారం 6-11-1958 సంచిక 126

కృష్ణా జిల్లాలో బస్సుల జాతీయకరణ రాజ్యాంగ విరుద్ధం

పథకాన్ని రద్దు చేయాలని సుప్రీమ్ కోర్టు తీర్పు

దరఖాస్తుదారుల రూట్లను స్వాధీనం చేసుకోరాదని కార్పొరేషన్‌కు ఆదేశం

న్యూఢిల్లీ, నవంబర్ 5

[illegible]ను రవాణా జాతీయకరణకు సంబంధించిన ఆంధ్ర [illegible] చట్టం అమలు పరిచే పథకం [illegible] కాదని, దానిని రద్దు చేయాలని సుప్రీంకోర్టు రాజ్యాంగ విభాగం నేడు తీర్పు [illegible]ది.

[illegible] పథకాన్ని అమలు చేయడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం మామూలు ధర్మ సూత్రాల ప్రకారం జరపవలసిన విధంగా ఎట్టి విచారణ జరపలేదని కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. అయితే దరఖాస్తుదారులు లేవదీసిన అభ్యంతరాల విషయమై రాష్ట్ర ప్రభుత్వం చట్ట నిబంధనల కనుగుణ్యంగా తగు విచారణ జరపటానికి తమ తీర్పు ఏవిధంగాను ప్రతిబంధకంకాదని కోర్టు వారు స్పష్టం చేశారు.

[illegible] రవాణా కార్పొరేషన్‌కు ఆదేశించినది.

జాతీయకరణ పథకాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం [illegible] ఎట్టి విచారణ జరపలేదని కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. అయితే దరఖాస్తుదారులు లేవదీసిన అభ్యంతరాల విషయమై రాష్ట్ర ప్రభుత్వం చట్ట నిబంధనల కనుగుణ్యంగా తగు విచారణ జరపటానికి తమ తీర్పు ఏవిధంగాను ప్రతిబంధకంకాదని కోర్టు వారు స్పష్టం చేశారు.

ఎక్స్‌ప్రెస్ పత్రికలను మూసివేసే యోచన

మద్రాస్ అసెంబ్లీలో ప్రకటన

మద్రాస్, నవంబర్ 5

మద్రాస్‌లోని ఎక్స్‌ప్రెస్ గ్రూప్ పత్రికలలో పనిచేసే ఉద్యోగులకీ యాజమానులకీ మధ్య ఒక పరిష్కారం కుదిరి వాటిని మూసివేసే పరిస్థితి తప్పిపోతుందని ఆశిస్తున్నానని మద్రాస్ హోమ్ మంత్రి శ్రీ భక్తవత్సలం నేడు ఇక్కడ అసెంబ్లీలో అన్నారు

ఈ విషయాన్ని గూర్చి అసెంబ్లీలో ఒక సభ్యుడు ప్రశ్నించగా (స్వల్పవ్యవధి ప్రశ్న) యజమానులు, కార్మికుల ప్రతినిధులతో ఇటీవల చర్చలు జరిపానని, తాము చేసిన కొన్ని సూచనలను కార్మికులు అంగీకరించ లేదని శ్రీ భక్తవత్సలం అన్నారు

చర్చలు ఇంకా జరుగుతున్నాయట పరిష్కారం కుదరగలదనే ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

పత్రికలు మూసివేయబడతాయనటానికి కారణాలు, ఆ విషయంపై ప్రభుత్వం తీసుకొన్న చర్యలను గూర్చి ప్రశ్నించగా వెంటనే మాజీ కార్మికులపాలను ప్రారంభించ వలసినదిగా లేబర్ కమిషనర్‌ను ఆదేశించానని ఆయన అన్నారు.

ఉదక మండలంలో ముడి ఫిలిమ్ ఫ్యాక్టరీ

భారత ప్రభుత్వ సంకల్పం

మద్రాస్, నవంబర్ 5

ముడి ఫిలిమ్‌ను ఉత్పత్తి చేయటానికిగాను ఉదక మండలంలో ఒక ఫ్యాక్టరీని నిర్మించటానికి భారత ప్రభుత్వం సంకల్పించినట్టు మద్రాస్ హోమ్ మంత్రి శ్రీ భక్తవత్సలం నేడు ఇక్కడ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో వెల్లడించారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి 7.5 కోట్ల రూపాయల వరకు ఖర్చు కావచ్చునట.

జోర్డాన్ రాజు విదేశ ప్రయాణ సంకల్పం

అమ్మాన్, నవంబర్ 5

జోర్డాన్ రాజు హుసేన్ కొంతకాలం విదేశాలలో విశ్రాంతి తీసుకొనగల దన్న వార్తలను సమాచార శాఖ మంత్రి శ్రీ అబ్దుల్ మోనిమ్ రిఫాయ్ నేడిక్కడ ధృవపరిచారు. ప్రయాణానికి తేదీ ఇంకా నిర్ణయం కాలేదని ఆయన అన్నారు.



ఎ. ఐ. డబ్ల్యు. సి. అధ్యక్షాయన మొన్నటిదినం హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబడిన ద్వితీయ ప్రణాళిక చర్చా సమ్మేళనానికి ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు ప్రారంభోత్సవం జరిపి ఆ సందర్భంలో ప్రసంగిస్తున్న దృశ్యం, శ్రీమతి లక్ష్మీ మీనన్‌ను కూడా చిత్రంలో చూడవచ్చు.

ఆంధ్ర ప్రదేశానికు ప్రత్యేక రైల్వే మండలం

రాజమండ్రి కార్మికుల విజ్ఞప్తి

రాజమహేంద్రవరం, నవంబర్ 5

గుంటకల్, బెజవాడ, సికింద్రాబాద్, వాల్తేరు డివిజన్లతో కలిపి ఒక ప్రత్యేక రైల్వేమండలాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ దక్షిణ రైల్వే కార్మికుల యూనియన్ రాజమండ్రిశాఖ నేడు ఒక తీర్మానం చేసినది.

నేడిక్కడ జరిగిన రాజమండ్రి శాఖ సర్వసభ్య సమావేశానికి అఖిలభారత రైల్వే కార్మికుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. గురుస్వామి అధ్యక్షత వహించారు.

కార్మికుల సహాయం 1955 ఏప్రిల్ నుంచి జీతాలను నూటికి 25 వంతుల పెంచాలని, రైల్వేఉద్యోగుల నిమిత్తం రాయితీధాన్యం దుకాణాలను నెలకొల్పాలని, కరువు భత్యాన్ని బేసిక్ జీతంలో కలిపి చెయ్యాలని ఉద్యోగస్థితిగతులను వృద్ధిచేయాలని కూడా సర్వసభ్య సమావేశంలో మరికొన్ని తీర్మానాలు చేయబడినవి.

యుద్ధ ప్రమాదం లేకపోలేదు

సోవియట్ రాయబారి శ్రీ మాలిక్ హెచ్చరిక

గ్లాస్గో, స్కాట్లండ్, నవంబర్ 5

ప్రపంచం యుద్ధ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నదని లండన్‌లోని సోవియట్ రాయబారి శ్రీ జాకబ్ మాలిక్ నేడిక్కడ అన్నారు.

స్కాట్లండ్-యు, ఎస్, ఎస్ ఆర్, సోసైటీ జరిపిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ మాలిక్ ఇలా అన్నారు "బ్రిటిష్ ప్రజలు సోవియట్ ప్రజలు శాంతి ప్రియులని మనకు తెలుసు. కాని వాస్తవ పరిస్థితిని మనం విస్మరించ రాదు ప్రస్తుత పరిస్థితులలో యుద్ధం సంభవించే ప్రమాదం ఉన్నదని మనం అంగీకరించవలాలి.

"యాదృచ్ఛికంగా జరిగినఒక సాంకేతిక పొరపాటు లేదా అర్థంలేని ఒక సంఘటన యుద్ధ ప్రజ్వలనకు దారితీయవచ్చు."

న్యూఢిల్లీ, నవంబర్ 5

[illegible] వారాల పాటు జరుగనున్న [illegible] సమావేశం నవంబర్ [illegible] నుంచి ప్రారంభ మౌతున్నట్టు

రాజీనామాలు

లక్నో, నవంబర్ 5

అరుగురు "జూనియర్" మంత్రులు ఒక సార్లమోటరీ కార్యదర్శి నేడు సంపూర్ణానంద మంత్రివర్గం నుంచి రాజీనామా చేసారు.

కార్మిక, సంక్షేమ శాఖా మంత్రి ఆచార్య జుగల్ కిశోర్ రాజీనామాను నిన్నటిదినం గవర్నర్ శ్రీ వి. వి. గిరి అంగీకరించిన విషయం పాఠకులకు విదితమే.

లండన్‌లోనే ఉండిపోవటానికి మీర్జా నిశ్చయం

లండన్, నవంబర్ 5

పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు ఇస్కందర్ మీర్జా లండన్‌లో 'అనిర్దిష్టంగా' ఉండిపోవటానికి నిశ్చయించుకొన్నట్టు నేడు ఇక్కడ పత్రికలలో వెల్లడించబడినవార్తలు తెలుపుతున్నవి. డెయిలీ ఎక్స్‌ప్రెస్ విలేఖరితో మీర్జా ఇలా అన్నాడట:

"మనస్తాపం అన్నది ఏదీ లేకుండానే పాకిస్తాన్‌ను విడిచిపెట్టి వచ్చాను.

"జనరల్ అయూబ్ ఖాన్‌తో నేను కలసి మెలసి పనిచేయటం లేదన్నట్టు ఒక అభిప్రాయం ప్రబలి, ఆ విషయాన్ని నాకు తెలియచేయగా రంగస్థలం అంతనీ వామిత్రుడైన జనరల్ అయూబ్ ఖాన్‌కు విడిచిపెట్టటం ద్వారా వారేళానికి సరియైన సేవ చేయగలనని నిశ్చయించుకొని అక్కడి నుంచి వచ్చేశాను."

పారిస్‌లో పెద్దరిస్టుల అరెస్టులు

పారిస్, నవంబర్ 5

ఫ్రెంచి రాజధాని పారిస్‌లో అల్జీరియన్ 'పెద్దరిస్టులు' 8 మందికి పైగా అరెస్టు కావడినట్టు నిన్న రాత్రి ప్రకటించబడినది పెద్దరిస్టులు నడుపుతున్న బాంబుల ఫ్యాక్టరీపై కూడా దాడి జరిగినది.

అమెరికన్ కాంగ్రెస్ ఎన్నికలు

రిపబ్లికన్ పార్టీ ఘోర పరాజయం

వాషింగ్‌టన్, నవంబర్ 5

అమెరికన్ ప్రజాభిప్రాయం రోజురోజుకీ ఐసెన్‌హోవర్‌కు వ్యతిరేకంగా మారుతున్న ఫలితంగా ఈసారి జరిగిన ఎన్నికల తర్వాత అమెరికన్ కాంగ్రెస్‌లో డెమోక్రాటిక్ పార్టీ మరింత ఎక్కువ బలాన్ని సంపాదించుకున్నది.

కాని ఈ పరాజయంలో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష పదవికి మంచి పలుకుబడి కల్గిన ఒక కొత్త అభ్యర్థిని సంపాదించుకున్నది. నెల్సన్ రాక్ ఫెల్లర్ అనే ఈ అభ్యర్థి తన ప్రత్యర్థి లఖాధికారి ఆలెరెల్ హారిమన్‌ను ఓడించి న్యూయార్కు గవర్నర్‌గా ఎన్నికైనారు.

పశ్చిమ రాష్ట్రాలలో పోలింగ్ ఇంకా జరుగుచూ ఉండగానే తూర్పు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఒక్కటొక్కటి ఇక్కడి డెమోక్రాటిక్ పార్టీ కేంద్ర కార్యాలయానికి చేర వారంభించాయి. రిపబ్లికన్ పార్టీ మరింత పతన మైందని ఈ ఫలితాలు వెల్లడించాయి.

సెనేట్‌లో మూడవవంతుస్థానాలకు జరిగిన ఎన్నికలలో కూడా డెమోక్రాటిక్ పార్టీకే ఘన విజయం లభించినది. రిపబ్లికన్ పార్టీ ఒక్క స్థానాన్నైనా గెలవకముందే డెమోక్రాటిక్ పార్టీ వరుసగా 14 స్థానాలను గెల్చుకున్నది.

కంచుకోట పతనం

రిపబ్లికన్‌ల కంచుకోటగా భావించబడుతున్న వెర్మాంట్‌లో గత 104 సంవత్సరాలనుంచి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులే గెలుపొందుతూ ఉన్నారు. కాని ఈసారి డెమోక్రాటిక్ పార్టీ రిపబ్లికన్‌ల కంచుకోటను బ్రద్దలుకొట్టి ఘన విజయాన్ని సాధించినది.

న్యూ ఇంగ్లండ్ నుంచి ఇంతకు పూర్వం కాంగ్రెస్ ఎన్నుకోబడిన మొత్తం ఆర్గురు అభ్యర్థులకు కూడా ఈసారి స్థానభ్రష్టత్వం కల్గినది. ఈ ఆరు స్థానాలకు డెమోక్రాట్‌లే ఎన్నుకోబడినారు.

కాలిఫోర్నియా గవర్నర్ పదవికి రిపబ్లికన్ అభ్యర్థి నిక్సన్ విల్లియమ్ నోలాండ్‌ను ఓడించి డెమోక్రాట్ అభ్యర్థి ఎడ్మండ్ బర్న్ ఎన్నికైనారు.

పశ్చిమరాష్ట్రాలలో డెమోక్రాట్‌లు ప్రతి మూడుస్థానాలలో కనీసం రెండైనా గెల్చుకుంటూనే ఉండడుతున్నది.

రిపబ్లికన్ పరాజయాలకు కారణాలు

డెమోక్రాటిక్ పార్టీ విజయానికి ఇతర కారణాలు ఏవి ఎలా ఉన్నప్పటికీ ముఖ్యంగా ఐసెన్‌హోవర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని నిస్సందేహంగా చెప్పవచ్చు మధ్యకాలంలో జరిగే ఎన్నికలలో ప్రజలు సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ఓటు చేస్తూ ఉంటారు. కాని ఐసెన్‌హోవర్ రిపబ్లికన్ పార్టీ ఇంత ఘోరంగా ఓడిపోవటానికి ఇటీవల అమెరికాలో ఏర్పడిన ఆర్థిక మాంద్యానికి ఆయన ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమన్న భావం ప్రజలలో బాగా నాటుకొని పోవటమే.

ఇక ఇప్పుడు అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ తన పదవీ కాలపు ఆఖరు రెండేళ్ళలో తనకు మరింత వ్యతిరేకంగా ఉన్న కాంగ్రెస్‌ను ఎదుర్కోవలసి వస్తుంది. వరుసగా మూడుసార్లు కూడా ప్రతివజ్రానికి మెజారిటీ ఉన్న కాంగ్రెస్‌ను ఎదుర్కోవలసిన గతి పట్టిన తొలి అధ్యక్షుడు ఐసెన్‌హోవరే.

డెమోక్రాటిక్ పార్టీ విజయ పరంపర అనుకోకుండా వచ్చిందేమీ కాదు. స్వయంగా ఐసెన్‌హోవర్, ఉపాధ్యక్షుడు నిక్సన్ ఈ విషయాన్ని ముందే ఊహించి తమ పార్టీ తరపున ఎంతో భారీ యెత్తున ప్రచారం సాగించారు. కాని ప్రచారాన్ని అపటం వారితరం కాలేదు.

నిక్సన్ భవితవ్యం

పార్టీవాయకత్వానికి ఇంత వరకు పోటీలేని నాయకుడుగా ఉన్న రిచర్డ్ నిక్సన్ రిపబ్లికన్ పార్టీ ఎన్నికల ఉద్యమానికి నాయకత్వం వహించాడు.

(మిగతా 4వ పేజీలో)

సహకార పద్ధతిలో వ్యవసాయం

సోషలిస్టు లక్ష్య సాధనకు అత్యవసరమని శ్రీ వి. బి. రాజుగారి ఉద్ఘాటన

హైదరాబాద్, నవంబర్ 5

జనాభాలో అత్యధిక సంఖ్యాకులుగా ఉన్న పేదరైతుల సమస్యలను పరిష్కరించటానికి దేశంలో సహకార వ్యవసాయం అవసరమని ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు నేడిక్కడ ఉద్ఘాటించారు.

కేంద్ర సహకార సంఘం భవనంలో జరుగుతున్న అఖిల భారత సహకార రజతోత్సవాల సందర్భంగా పారిశ్రామిక ఉత్పత్తి దారుల, కార్మికుల దినోత్సవాన్ని శ్రీ రాజుగారు తొలుత ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షత వహించారు

భారత దేశంలో ఆర్థికంగా గిట్టుబాటు కాని భూకమతాలను యేకీకృతం చేయటానికి సహకార వ్యవసాయమొక్కటే మార్గమని శ్రీ రాజుగారు అన్నారు. చిన్న చిన్న భూస్వాములు సహకార వ్యవసాయ సంఘాలలో చేరి సమిష్టి కృషికి పాటు పడేటట్లుగా ప్రోత్సహించవలాలని, ఆ ఆశయసిద్ధికి ఎట్టి పరిస్థితులలోను ఒత్తిడి చేయటమన్నది పనికి రాదని కూడా శ్రీ రాజుగారు ఉద్బోధించారు.

శ్రీ రాజుగారు ఇంకా ఇలా అన్నారు:

"సహకారోద్యమం సామాన్య ప్రజానీకం యొక్క ఆర్థిక సమస్యలను పరిష్కరించటమే కాకుండా, జాతీయ సంపదను అభివృద్ధిపరచే విషయంలో వారిని సంఘటితపరచి పని చేయించటానికి కూడా ఉపకరిస్తుంది. సహకార సంస్థల ద్వారా దళారులను తొలగించవచ్చును. ఇంతేగాక, సమాజంలో ఉన్న అధికులాభాపేక్ష పరులను కూడా తొలగించవచ్చును. సహకార పద్ధతి తప్పించి మన ప్రధాన ధ్యేయమైన సోషలిస్టు వ్యవస్థా నిర్మాణానికి మరొక మార్గంలేదు"

ఈ ఉద్యమాన్ని విజయవంతంగా కొనసాగించటానికి నిస్వార్థంగాను, న్యాయబుద్ధితోను పనిచేసే సేవకుల అవసరం ఎంతైనా ఉన్నదని శ్రీ రాజుగారు ఉద్ఘాటించారు.

అనంతరం శ్రీ కొండా లక్ష్మణ్ ప్రసంగిస్తూ, సహకారోద్యమాభివృద్ధి మందగొడిగా ఉండటానికి ఉద్యోగుల బాధ్యులవల్లారు ఇండియావంటి ప్రజాస్వామిక దేశంలో సహకారోద్యమం లో రాజకీయ వాదులు ప్రవేశించకుండా చేయటం సంభవం కాదని కూడా వారు అన్నారు. ప్రతి రాజకీయ వాదులు ఏదో ఒక రూపంలో యీ సంస్థలలో ఉండనే ఉంటారని కూడా ఆయన అన్నారు.

తిరుగుబాటుదార్లతో ఫ్రెంచి సైనికుల పోరాటాలు

376 మంది ఫ్రెంచి సైనికులు మరణించినట్టు స్వతంత్ర అల్జీరియా ప్రకటన

కైరో, నవంబర్ 5

గత అక్టోబర్ నెల 25 నుంచి 28 వ తేదీలోగా ఫ్రెంచి సైన్యానికి, అల్జీరియన్ తిరుగుబాటుదారులకు మధ్య జరిగిన పోరాటాలలో 376 మంది ఫ్రెంచి సైనికులు మరణించారనీ, 181 మంది గాయపడినారనీ స్వతంత్ర అల్జీరియా ప్రభుత్వం నేడిక్కడ అధికారికంగా ప్రకటించినది.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, నవంబర్ 5

ఆరంభ ధర	36 81
ముగింపు ధర	36·29

ద్వితీయ ప్రణాళిక లోగా 50 కోట్లు అవసరం

కేంద్ర సహాయం హెచ్చించకపోతే నాగార్జునసాగర్ నిర్మాణం ఆలస్యం కాగల సూచన

హైదరాబాద్, నవంబరు 5

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంటును 60 కోట్లకు పెంచని పక్షంలో ప్రాజెక్టు నిర్మాణం కుంటుబడగలదని తెలుస్తున్నది.

ఈ విషయాన్ని నాగార్జున సాగర్ ప్రాజెక్టు కంట్రోల్ బోర్డు కేంద్ర ప్రభుత్వానికి, ప్లానింగ్ కమిషన్‌కు తెలియజేసినదని తెలుస్తున్నది. 1959-60 సంవత్సరంలో, ప్రాజెక్టు నిర్మాణం ఖర్చు 18 కోట్ల రూపాయలు కాగలదని బోర్డు బడ్జెట్‌ను సమర్పించినట్టు తెలుస్తున్నది. రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రకారం ప్రాజెక్టు నిర్మాణం జరగటానికి కేంద్ర ప్రభుత్వ గ్రాంటులను రెట్టింపు చేయడం అవసరమని బోర్డు కేంద్రానికి విజ్ఞప్తి చేసినది. ప్రస్తుత సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం 7 కోట్ల రూపాయలను మంజూరు చేసినది. ఈ మొత్తం కిందటి సంవత్సరం మొత్తం కంటె 45 లక్షల రూపాయలు తక్కువ. రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రాజెక్టుఖర్చు 82 కోట్ల రూపాయలని అంచనా వేయబడినది. అయితే నిర్మాణం ఖర్చులు

(మిగతా 4వ పేజీలో)

వ్యాపార ప్రేలుడు వస్తువుల పరిశ్రమ

రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

గోమియా, (హజారీబాగ్) నవంబర్ 5

భారత దేశంలో మొట్టమొదటి వ్యాపార ప్రేలుడు వస్తువుల పరిశ్రమకు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఈ రోజున ఇక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

మొదట్లో యేటా 5 వేల టన్నుల వ్యాపార ప్రేలుడు వస్తువులను ఉత్పత్తి చేసుకొనటానికి అంచనా వేసుకొన్నప్పటికీ, ప్రస్తుతం దేశంలో వాటికి గల గిరాకీ దృష్ట్యా ఉత్పత్తిని 7,500 టన్నుల వరకు పెంచవలసి ఉంటుందని పరిశ్రమ వ్యవస్థాపకులు అంటున్నారు.

భారత ప్రభుత్వం [illegible]లో ఇండియన్ కెమికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీవారు కలిసి సమిష్టిగా ఈ ఫ్యాక్టరీని నిర్మించారు. మూలధనం 4 కోట్ల రూపాయలు. భారతదేశంలో ప్రస్తుతం సాగుతున్న అభివృద్ధి కృషి దాని వేగాన్ని దృష్టిలో ఉంచుకొన్నట్లయితే ఈ పరిశ్రమ సరియైన తరుణంలోనే స్థాపించబడినట్టు అనుకొంటున్నానని రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ అన్నారు.

అంతేగాక విదేశ మారక ద్రవ్యాన్ని కూడ పెట్టుకోవలసిన అవసరం దృష్ట్యా కూడా ఈ పరిశ్రమ స్థాపన చాలా హర్షణీయం అని ఆయన అన్నారు.

ప్రస్తుతంఉన్న పరిశ్రమలనుపోషించటానికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వాటిని కూడా విస్తృతం చేయటానికి ప్రతి యేటా మనకి కొన్ని వేల టన్నుల ప్రేలుడు వస్తువులు అవసరం, వాటిలో చాలా మట్టుకు ప్రస్తుతం విదేశాలనుంచి దిగుమతి కావుతున్నవి. ఈ పరిశ్రమ కనుక ఉత్పత్తి ప్రారంభించినట్లయితే ప్రేలుడువస్తువులకు సంబంధించిన అవసరాలన్నిటిని మనంతటమనమే తీర్చుకోగలం" అని అన్నారు డాక్టర్ ప్రసాద్.

మాజీ లాహోర్ మేయర్ నిర్బంధం చట్టవిరుద్ధమని హైకోర్టు తీర్పు

లాహోర్, నవంబర్ 5

సైనిక శాసన నిబంధనల క్రింద మాజీ లాహోర్ మేయర్ శ్రీ సయ్యద్ హామీలాయ్ షా నిర్బంధం చెల్లదని ఇందుచేత ఆతనిని వెంటనే విడుదల చేయాలని పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు నేడు తీర్పు ఇచ్చినది.

శ్రీ సయ్యద్ గత నెల 28వ తేదీన అరెస్టు చేయబడినారు.

మైసూరులో రాకెట్ ప్రయోగాలు

మైసూరు, నవంబర్ 5

మైసూరులోని భారత భౌగోళ యాత్రా పరిశోధనా సంస్థానికి సంబంధించిన ఇద్దరు సభ్యులు మొన్నటి దినం (నవంబర్ 3వ తేదీన) ఒక జెట్ రాకెట్ ను (రెండు దళాల రాకెట్) అంతరిక్షంలోకి ప్రయోగించినట్టు పై సంఘం నేడు ఒక ప్రకటనలో వెల్లడించినది. రాకెట్ అంతరిక్షంలో 85 వేల అడుగులకు పైగా వెళ్ళినదట.

ఇటువంటి రాకెట్లు ఇప్పటికి మూడు ప్రయోగించబడినట్టు కూడా ఆ ప్రకటనలో పేర్కొనబడినది.

ఘన రూపంలో ఉన్న ఒక కొత్త రకం ఇంధనం యొక్క శక్తి స్వభావాలను తెలుసుకొనటానికిగాను ఈ ప్రయోగాలు జరిగాయట. ప్రస్తుతం ఉన్న అనేక ఇంధనాలకంటె ఈ కొత్త ఇంధనం చాలా శక్తివంతమైనదని తెలుస్తున్నది.

విళంబినామ సంవత్సరం
గురువారం, నవంబర్ 6, 1958
ఆశ్వయుజ బహుళ దశమి
దశమి రా॥ 11 27
మూల రా॥ 11-38
వర్జ్యం రా॥ 7-36 మొ॥ 8-49 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం 4809
మేనేజ్‌మెంట్ 4950

గురువారం, నవంబరు 6, 1958

హర్షనీయం

రాష్ట్ర శాసన సభకు గజ్వేల్ నియోజక వర్గం నుంచి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆర్. నరసింహారెడ్డి గెలుపొందటం అత్యంత హర్షనీయం. ఆంధ్ర ప్రదేశ్ అవతరణానంతరం జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ విజయాన్ని సాధించిన ఉప ఎన్నిక ఇదొక్కటే. మరొక విశేషం ఏమిటంటే కమ్యూనిస్టులు బలపరచిన స్వతంత్ర అభ్యర్థిపై శ్రీ నరసింహారెడ్డికి 18 వేల ఓట్ల మెజారిటీ లభించినది. మూడవ అభ్యర్థి శ్రీ భూమాశెట్టి ధరావతు కూడా దక్కలేదు. ఇటువంటి ఘన విజయాన్ని సాధించి కాంగ్రెస్ పార్టీ పేరు ప్రతిష్ఠలను నిలబెట్టి నందుకు శ్రీ నరసింహారెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ వాదులు నిజంగా అభినందనీయులు.

గజ్వేల్ ఉప ఎన్నిక ఫలితం వెలువడటంతో ప్రజానీకంలో కాంగ్రెస్ పలుకుబడి క్షీణించి పోతున్నదని అదే పనిగా ప్రచారం చేస్తున్న వారి నోళ్ళకు తాళం పడగలదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పీడతల రంగారెడ్డి గారు సగర్వంగా ప్రకటించారు. ఇంతకుముందు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సంభవించిన పరాజయాలను పురస్కరించుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ పలుకుబడి తగ్గి పోయినదనీ; అది ప్రజా విశ్వాసాన్ని కోల్పోతున్నదని భావించి, ప్రతిపక్షాలు ఏవేవో ఆశా సౌధాలను నిర్మించు కొనటం, కాంగ్రెస్ వాదులు నిరుత్సాహ పడిపోవటం నిర్హేతుకమని గజ్వేల్ ఉప ఎన్నిక ఫలితం నిరూపించిన మాట నిజమే. ఇంతకు ముందు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవటం కాంగ్రెస్ అంటే ప్రజలలో వ్యతిరేక భావం ప్రబలటం వల్ల సంభవించలేదని ఇప్పుడు రూఢిఐనది. అయితే, ఇంతకు ముందు వరసగా ప్రతి ఉప ఎన్నికలలోను ఓడిపోవటానికి, ఇప్పుడు గజ్వేల్‌లో ఘన విజయం సాధించటానికి కారణం ఏమిటో సహేతుకంగా విచారించ వలసి ఉన్నది. హఠాత్తుగా ఇప్పుడు కాంగ్రెస్ గ్రహస్థితి మారటం వల్ల విజయం చేకూరినదని అనటానికి వీలు లేదని ప్రత్యేంచి చెప్పవలసిన పని లేదు. దేశంలో "గాలి మారినది" గమనించటం వల్లనే కమ్యూనిస్టు పార్టీ పోటీ నుంచి తన అభ్యర్థిని ఉపసంహరించి, పరాజయాన్ని, దాని వల్ల కలిగే పరాభవాన్ని, తప్పించుకొనటానికి తన సిద్ధాంతాన్ని ఆమోదించక పోయి నప్పటికీ ఒక స్వతంత్ర అభ్యర్థిని బలపరచినదని శ్రీ రంగారెడ్డి గారు తన ప్రకటనలో అన్నారు. ఇటువంటి రాజకీయపు పెత్తులు వేయటంలో కమ్యూనిస్టులు ఘటికులనటంలో సందేహం లేదు. కాని శ్రీ రంగారెడ్డి గారి "గాలి మారటం" సిద్ధాంతం ఇంతకు పూర్వం కాంగ్రెస్‌కు సంభవించిన పరాజయాలకు, ఇప్పుడు గజ్వేల్‌లో అది సాధించిన ఘన విజయానికి అసలు కారణాలేమిటో తెలుసు కొనటానికి అంతగా దోహదం చేయదు.

ఇంతకుముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదన్న అభిప్రాయానికి శ్రీ రంగారెడ్డిగారి సిద్ధాంతం దారితీయవచ్చు. కాని ఇది నిజం కాదు, ఆంధ్ర ప్రదేశ్‌లో గాలి ఎప్పుడూ ఒకే మోస్తరుగా వీస్తున్నది. అంతేకాని రాజకీయ వాతావరణంలో పెద్ద మార్పు లేమీ లేవు. రాజకీయ వాతావరణం కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండటం, ప్రతికూలంగా ఉండటం అన్నది కాంగ్రెస్ వాదుల కృషి పైనా లేదా వారి కృషి లోపంపైనా ఆధారపడి ఉంటున్నదన్న విషయాన్ని గుర్తించటం అత్యవసరం. ఇటీవల చరిత్ర ఒక విషయాన్ని సుస్పష్టం చేస్తున్నది. ఆంధ్రదేశంలో నిజంగా పోటీకి నిలిచి ప్రజా కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు రెండే. తక్కిన పార్టీలన్నీ కాంగ్రెస్‌లో నుంచి విడిపోయిన కాంగ్రెస్ వాదులు ఏర్పాటు చేసుకొన్నవే. ఈ పార్టీలకు చెందని పార్టీలు ఒకటో, రెండో ఉన్నప్పటికీ, అవి నామ మాత్రావశిష్టమైనవే కాని, వాటికి ప్రజా బలం లేదు. కాంగ్రెస్ వాదులు—కాంగ్రెస్‌లో ఉన్న వారు, కాంగ్రెస్ నుంచి విడిపోయిన వారు—సమైక్యంగా కృషి చేస్తే, కమ్యూనిస్టుల ఓటమి తథ్యం. కాంగ్రెస్ వాదులు ముఖ్య రాజకీయాలను పురస్కరించుకొని రచ్చ కెక్కి నప్పుడే, కమ్యూనిస్టులు లేదా మరొకరు కాంగ్రెస్ పార్టీని ఓడించ గలుగుతున్నారు. ఇంతకు ముందు ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడి పోవటానికి ముఖ్య కారణం కాంగ్రెస్ వాదులు కొందరు పార్టీకి ద్రోహం చేయటమే. గజ్వేల్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయాన్ని సాధించి నట్లయితే ఆత్మకూర్‌లో జరుగనున్న ఉప ఎన్నికలోనే గాక, ఆ తర్వాత జరిగే సాధారణ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ విజయం తథ్యం. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని స్వీకరించిన మొదటి రోజునే శ్రీ రంగారెడ్డిగారు రాష్ట్ర కాంగ్రెస్ వాదులను సమైక్యపరచటానికి శక్తివంచన లేకుండా కృషి చేయగలమని ప్రకటించారు. ఈ కృషిలో ఆయన కృతకృత్యులౌతున్నారనటానికి గజ్వేల్ ఉప ఎన్నిక ఫలితం ఒక ప్రత్యక్ష నిదర్శనం. ఇకముందు కూడా గ్రూపు విభేదాలకు స్వస్తిచెప్పి రాష్ట్ర కాంగ్రెస్ వాదులు శ్రీ రంగారెడ్డితో సర్వ విధాలా సహకరించి నట్లయితే, కాంగ్రెస్‌కు అపజయం అనేది ఉండదని ఘంటా పథంగా చెప్పవచ్చును.

వరంగల్ జిల్లాలో శ్రీ సాదత్ అలీ పర్యటన

హైదరాబాద్, నవంబరు 4

ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ గారు వరంగల్ జిల్లాలోని వాఝగిరి స్యామపేట, చింతలపల్లి, కుంటలపల్లి సంగం గ్రామాలను దర్శించారు వదయాతలో గూడా ఆయన పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రామాచారి, రాష్ట్ర అసెంబ్లీ సభ్యుడు శ్రీ హయ్యగీవాచారి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మాడిశెట్టి గారలు ఆయన వెంట ఉన్నారు.

ఈ వ్రదేశాలన్నిటి లోనూ శ్రీ సాదత్ అలీ ఖాన్ బహిరంగ సభలలోనూ, కమిటీ సభలలోనూ ఉపన్యసించారు, పంచవర్ష ప్రణాళిక ఉద్దేశాలను, లక్ష్యాలను వివరించి చెప్పారు అభివృద్ధి కార్యక్రమాలపాలలోనూ పునర్నిర్మాణ కార్యక్రమాపాలలోనూ పాల్గొనాలని ప్రజలను ఉద్బోధించారు

అక్టోబర్ 30 వ తేదీ ఉదయం వారు వాఝగిరి చేశారు. మొదట రైల్వేలైను తనిఖీ చేశారు, ఈ లైను మీద గేటు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. తరువాత ఆయన గ్రామస్థులతో కలిసి గ్రామంలోనికి వెళ్ళి, స్థానిక సమస్యలను చర్చించారు. పోరొంబోకు భూములను, ఖరీఫ్ ఖాతా భూములను సాగులోనికి తీసుకొని రాదానికి రాష్ట్ర ప్రభుత్వం నిజైన సహాయం మంజూ చేస్తుందని హామీ యిచ్చారు, శ్యాంపేటమండి శ్రీ సాదత్ అలీఖాన్ చింతలపల్లి వెళ్ళారు. ఆరోగ్య కేంద్రం స్థాపించాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు, హరిజనులచేత ఇంకా వెట్టి చాకిరీచేస్తున్నారని విని శ్రీ సాదత్ అలీ ఆశ్చర్యచకితుడయినాడు.

కుంటలపల్లిని దర్శించిన తరువాత వారు సంగం వెళ్ళారు. అక్కడ ఒక అభివృద్ధి బ్లాకు ప్రారంభించ బడింది. తరువాత ఆయన భారత సేవక్ సమాజాన్ని, మహిళామండలిని దర్శించారు, ఈమహిళామండలిలో ఇటీవల కుట్టు యంత్రం స్థాపించ బడింది.

లైసెన్సు అందజేయడంలో ప్రభుత్వ జాప్యం

రిట్ జారీ చేయడానికి హైకోర్టు అంగీకారం

హైదరాబాద్, నవంబర్ 4

గని యజమాని, లోహం ఎగుమతిదారు బద శ్రీ కోటయ్య వాయుడు గారి పక్షాన దాఖలు చేయబడిన ఒక రిట్ దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ కాసిరెడ్డిగారు అంగీకరించారు. ఖమ్మం జిల్లా లో ఇనుము తవ్వకానికి లైసెన్సు యివ్వాలని తాను పెట్టుకొన్న దరఖాస్తులను న్యాయశాస్త్ర రీత్యాపరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మాండమస్ రిట్ ద్వారా ఆదేశించాలని ఈ దరఖాస్తులో కోరబడింది

దరఖాస్తు ఈ క్రింది విధంగాఉన్నది: 'లైసెన్సు ఇవ్వాలని దరఖాస్తుదారుడు వాణిజ్య పరిశ్రమల శాఖకు 5 దరఖాస్తులు పెట్టుకున్నాడు, కృష్ణాజిల్లా గంధాయి, తక్కెళ్ళపాడు, రామచంద్రుని పేటలోను ఖమ్మం జిల్లా అప్పన సింహపురంలో మూ ఇనుము తవ్వకానికి దరఖాస్తు చారుడు లైసెన్సు కోరాడు. ఈ ఇనుమును జపానుకు ఎగుమతి చేయడానికి ఆతడు ఉద్దేశిస్తున్నాడు, ఆ దేశంనుంచి ఆయనకు చాలా ఆర్డర్లు వచ్చాయి. ప్రభుత్వం వారు ఈ దరఖాస్తులను కేంద్ర ప్రభుత్వం తయారు చేసిన నిబంధనల ననుసరించి పరిష్కరించ కుండా మౌనం వహించారు. ఇందువల్ల ఆతని వ్యాపారం దెబ్బ తిన్నది. రాజ్యాంగ విధానంలోని 226 సూత్రం క్రింద కోర్టు వారు జోక్యం కలిగించుకొని సంబంధిత దరఖాస్తులను న్యాయశాస్త్ర రీత్యా పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలి. న్యాయం పొందడానికి మరొక మార్గం లేక పోవడం వల్ల దరఖాస్తు దాఖలు హైకోర్టులో రిట్ దరఖాస్తు దాఖలు చేయవలసి వచ్చింది. ఈ దరఖాస్తులను న్యాయ శాస్త్ర రీత్యా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ రిట్ జారీ చేయాలనీ న్యాయమూర్తి శ్రీ కాసిరెడ్డిగారు ఆదేశించారు.

వీధులలో బాణాసంచా కాల్చటంపై నిషేధం

హైదరాబాద్, నవంబర్ 4

వీధులలో బాణాసంచా కాల్చటాన్ని నగర పోలీస్ కమిషనర్ నిషేధించారు. దీని ఉల్లంఘించినవారు శిక్షార్హులు.

మరి కొందరు ఉత్తర ప్రదేశ్ మంత్రులు రాజీనామా ఇచ్చే సూచన

లక్నో, నవంబరు 4

ఉత్తర ప్రదేశ్ కార్మిక, సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి ఆచార్య జుగల్ కిషోర్ రాజీనామా అనంతరం తిరుగుబాటు వర్గానికి చెందిన ఉత్తర ప్రదేశ్ మంత్రులు, ఉప మంత్రులు ఒక ఇష్టాగోష్ఠి సమావేశం జరిపి తాము కూడా రాజీనామా ఇవ్వడానికి అంగీకరించారు.

తిరుగుబాటు వర్గానికి చెందిన ఇద్దరు మంత్రులు: ఒకరు హరిజనసంక్షేమమంత్రి శ్రీ మంగళ ప్రసాద్, రెండవవారు ఆరోగ్య మంత్రి శ్రీ జవాహర్‌లాల్ రోహతగీ ప్రస్తుతం నగరంలో లేరు గవర్నరాంధ్ర ప్రాయంగా తుదినిర్ణయం తీసుకోబడలేదు.

ఈ విషయంపై మంత్రులందరూ కలిసి చర్యతీసుకోవాలని నిర్ణయించబడింది. శ్రీ మంగళ ప్రసాద్ లక్నోకు లేదా, ఎల్లుండో తిరిగి వస్తారని ఆశించబడుతున్నది. శ్రీ రోహతగీ ఇప్పుడు కాన్పూరులో ఉన్నారు. ఆయన ఏ క్షణంలోనైనా వస్తారు.

ఈనాటి ఇష్టాగోష్ఠి సమావేశానంతరం విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ కైలాస్ ప్రసాద్ విలేఖరులతో మాట్లాడుతూ ఇలా అన్నారు: "మా నిర్ణయం మాకు తెలుసు. రాజీనామా ఎప్పుడు సమర్పించాలన్నది ఇంకా నిర్ణయించ బడలేదు.

17 వ శతాబ్దంలో మచిలీపట్నం రేవు ప్రాముఖ్యం

హైదరాబాద్ భూగోళ సంఘంలో చర్చ

హైదరాబాద్, నవంబరు 4

నిన్న చాదర్‌ఘాట్ కళాశాలలో జరిగిన హైదరాబాద్ భౌగోళిక సంఘ సభలో 'బందరు-17 వ శతాబ్దంలో ప్రధాన రేవు' అనే విషయమై శ్రీ సామ్యూల్ ఆలమ్ ఒక వ్యాసం చదివారు. తరువాత జరిగిన చర్చలో ఉస్మానియా విశ్వవిద్యాలయ భూగోళ శాఖ అధ్యక్షుడు, ఇంకా చాలా మంది పాల్గొన్నారు. సంఘ కార్యదర్శి శ్రీ మహమ్మద్ ఇబ్రాముల్లా వందన సమర్పణతో సభ ముగిసింది.

నేపాల్ సలహా సంఘం

భాట్మండు, నవంబరు 4

ఈ మధ్య, ప్రజా ప్రతినిధులలో సంప్రదింపులు జరిపి యేర్పాటు చేసిన సలహా సంఘానికి నేపాల్ రాజు శ్రీ మహేంద్ర నవంబరు 19వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

వచ్చే సంవత్సరం పార్లమెంటు ఎన్నికలు జరిగే వరకు యీ సంఘం శాశ్వతిక పార్లమెంటుగా వ్యవహరిస్తుంది ఈసంఘంలో 85మంది సభ్యులుంటారు. ప్రజా ప్రతినిధులతో సంప్రదింపులు జరిపిన శ్రీ మహేంద్ర 64 మంది సభ్యులపేర్లను యింతకు పూర్వమే ప్రకటించాడు. శ్రీ మహేంద్ర తన మంత్రి మండలితో సంప్రదించి 11 మందిని నియమిస్తారనీ, దేశంలోని 6 రాజకీయ పార్టీలనుంచి పార్టీకి ఇద్దరు చొప్పున 12 మంది యేన్నుకోబడతారనీ మొదట్లో భావింపబడ్డది అలాజరిగినట్లయితే పార్లమెంటుసభ్యులసంఖ్య 87 గా ఉండేది. కాని, యునైటెడ్ డెమోక్రటిక్ పార్టీ నాయకుడైన డాక్టర్, కె. ఎన్. సింగ్ యిందులో పాల్గొనటానికి తన అసమ్మతిని వెల్లడించటంవల్ల ప్రస్తుత పార్లమెంటులో 85 మంది సభ్యులు మాత్రమే ఉంటారు. లేకపోతే శ్రీ మహేంద్ర ఆ రెండు స్థానాలను మరొక రాజకీయ పార్టీకి దేరికైనా యివ్వటం జరగవచ్చు.

నేపాల్‌లో యేర్పాటయిన సలహా సంఘాలలో యిది మూడవది. సలహా సంఘంలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం లభించటం యిదే ప్రథమ వ్యాపారం.

ఈ సలహా సంఘం జాతీయ సమస్యలన్నింటినీ చర్చిస్తుంది, కాని, ప్రభుత్వాన్ని రద్దు చేయటానికి ఓటుచేసే అధికారం మాత్రం దీనికి ఉండదు.

పారిశ్రామిక వివాదాలు

హైదరాబాద్, నవంబర్ 4

హైదరాబాద్‌లోని అంబాలిస్మాక్ ఫ్యాక్టరీ యజమానులకూ, కార్మికులకూ కొన్ని కోర్కెల సందర్భంలో ఏర్పడిన పారిశ్రామిక వివాదం హైదరాబాదులోని పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు నివేదించబడింది.

నిజామాబాదు సర్జేవఫేర్ వీడ్ ఫ్యాక్టరీ యజమానులకూ, కార్మికులకూ మధ్య ఫ్యాక్టరీ ప్రాంచిని మూసిన కారణంగా కలిగిన వివాదం పరిష్కారం నిమిత్తం హైదరాబాద్‌లోని పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు నివేదించబడింది.

సంక్షిప్త వార్తలు

అహమదాబాద్, నవంబరు 5

మహాగుజరాత్ జనతా పరిషత్ వారి స్మారక చిహ్నాల సత్యాగ్రహంలో ఈ రోజున ఐదుగురు వలంటీర్లు అరెస్టు చేయబడినారు.

○ ○ ○

బ్రసెల్స్, నవంబర్ 4

బ్రసెల్స్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో 50,00,00 స్టెర్లింగ్ పౌండ్ల ఖర్చుతో కొత్తగా నిర్మించిన అరు అంతస్తుల భవనంలో ప్రేబుడు ప్రమాదం జరిగి నిప్పంటుకున్నది.

○ ○ ○

లండన్, నవంబరు 4

బిటిష్ ప్రభుత్వ ఆర్థిక విభాగాలకు కామన్స్ సభలో ఈ రోజున 65 ఓట్ల మెజారిటీతో ఆమోదం లభించినది.

○ ○ ○

అలిలెన్, (అమెరికా) నవంబర్ 4

ఇక్కడికి సమీపంలో ఈ రోజున బి 47 అనే ఒక బాంబర్ విమానం కూలిపోగా సిబ్బందిలో సభ్యుడొకడు మరణించాడు. ఆ విమానంలో ప్రయాణం చేస్తున్న తక్కిన ముగ్గురు సిబ్బంది సభ్యులు ప్యారాచూట్‌ల ద్వారా క్షేమంగా క్రింద దిగారు.

○ ○ ○ ○

న్యూయార్కు, నవంబర్ 4

శ్రీ నెల్సన్ రాక్ ఫెల్లర్ (రిపబ్లికన్) న్యూయార్కు గవర్నర్‌గా ఎన్నుకోబడ్డారు.

○ ○ ○ ○

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 4

సమితి నిర్వహణనిధులు కొరతగా ఉన్నప్పుడు ప్రధాన కార్యదర్శి అధీనంలోఉన్న ఇతర ప్రత్యేక నిధులలో నుంచి డబ్బుతీసుకొని 'వాడుకోటానికి ఆయనకు అనుమతి నివ్వాలని ఇండియా సిఫార్సుచేసిన ప్రతిపాదనను జనరల్ అసెంబ్లీ పరిపాలనా, ఆదాయ వ్యయ కమిటీ నేడు అంగీకరించినది.

1959 లో సమితి నిర్వహణనిధులను 230 లక్షల డాలర్లనుంచి 285 లక్షల డాలర్లకు పెంచాలాని ఇటలీ ప్రవేశపెట్టిన తీర్మానాని సవరణ రూపంలో ఇండియా ఈ సిఫార్సు చేసినది.

మాక్మిలన్‌తో అమెరికా అణు శక్తి కమిషన్ అధ్యక్షుని చర్చలు

లండన్, నవంబర్ 8

అమెరికా అణు శక్తి కమిషన్ అధ్యక్షుడు శ్రీ జాన్ మెక్కోన్, బిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ గార్లు నేటి మధ్యాహ్నం అణ్వస్త్ర సమస్యలపై చర్చలు జరిపారు.

సదాశివపేటలో సహకార వారోత్సవాలు

సదాశివపేట, నవంబరు 2

నవంబరు 1వ తేదీ ఉదయం 8.30 గంటలకు చేనేత సహకార సంఘ కార్యాలయంలో శ్రీయుత బి. డి. ఓ. గారిచే ధ్వజారోహణము గావింపబడెను, సాయంత్రం 5 గంటలకు అన్ని సహకార సంఘాల పక్షమున చేనేత సహకార సంఘ అధ్యక్షుడు గొప్ప ఊరేగింపు తీయబడినది. సాయంత్రం 7 గంటలకు బసవేశ్వర దేవాలయావరణలో శ్రీయుత పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ శివనాగప్పగారి అధ్యక్షతన బహిరంగ సమావేశము జరుపబడెను, ఈ సమావేశములో శ్రీయుతులు వెంకటేశ్వరగుప్త, శ్రీ కెట్టి రేవప్ప, శ్రీ ఎస్. రామయ్య, శ్రీ టి. వెంకటేశం, పాపన్ విశ్వనాథం, శ్రీ పోల నాగభూషణం, సహకార సంఘాల ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మణరావ్, వ్యవసాయశాఖ మదర్దార్ గారలు సహకార సంఘాల అవశ్యకత, నాటి ముఖ్యోద్దేశముల గురించి విపులముగా ఉపన్యసించిరి; తదుపరి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మరియు శ్రీ మాదవరావు అన్వారి, (హైకోర్టు సహకార సంఘ అధ్యక్షులు) గార్ల సందేశములు చదివి వినిపించబడినవి. చేనేత సహకార సంఘ కార్యదర్శి శ్రీ పోల నాగభూషణం గారి కృతజ్ఞతలతో సభ ముగించబడినది.

పట్టణ అభివృద్ధి పథకాల అమలులో జాప్యం

మునిసిపాలిటీల మందకొడితనంపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరసన

హైదరాబాద్, నవంబరు 5

పట్టణ నిర్మాణ పథకాలను అమలు పరచడంలో ఎక్కడగిన అభివృద్ధి ఏమీ లేదని నేడు విడుదల చేయబడిన అరు మునిసిపల్ పరిపాలనా నివేదికలు సూచిస్తున్నవి

1953-57 లో బందరు, కడప, హిందూపూరు, ఏలూరు, లోబ్నిలి, గూడూరు మునిసిపల్ పరిపాలనను సమీక్షించే నివేదికలు విడుదల చేయబడినవి నివేదిక ప్రాంతంలో కడపజిల్లా బోర్డు అర్థిక పరిస్థితి సంతృప్తికరంగా లేదని నివేదిక తెలుపుతున్నది

బందరులో వివరమైన పట్టణనిర్మాణ పథకాలు 12 ఒక సామాన్య పట్టణ నిర్మాణ పథకము పరిశీలనలో ఉండినవి కాని సిబ్బంది తక్కువగా ఉండడం వల్ల సామాన్య పట్టణ నిర్మాణ పథకాన్ని తయారు చేసేవని చేట్టబడలేదు.

హిందూపూర్ మున్సిపాలిటీలో ఒక సామాన్య పట్టణ నిర్మాణ పథకమూ ఒక వివరమైన పట్టణ నిర్మాణ పథకమూ మంజూరు చేయబడినవి. కాని పని సాగలేదు ప్రభుత్వం మంజూరు చేసిన వివరమైన పట్టణ నిర్మాణ పథకం అమలు పరచబడుతున్నదని అంటున్నారు 1953-57 లో కొత్త స్కీములేవీ మంజూరు చేయబడలేదు సామాన్య పట్టణ నిర్మాణ పథకానికి త్వరలో తుది రూపమిచ్చి పట్టణాన్ని సుందరమైన పట్టణంగా మార్చి వేయాలని ప్రభుత్వ ఉత్తరువు కోరుతున్నది.

8 పట్టణ నిర్మాణ పథకాలు ఏలూరు మున్సిపల్ కౌన్సిల్ పరిశీలనలో ఉండినవి కాని ఈ విషయంలో పని యేమీ సాగక పోవడం అసంతృప్తికరంగాఉన్నదని ప్రభుత్వం కాని పన్నులు సరిగా వసూలుచేయడం లేదని, గొప్పమొత్తాలు బాకీపడి ఉన్నవని నివేదిక తెలుపుతున్నది బందరు మున్సిపాలిటీ వసూలుచేయకుండా వదలిన మొత్తం రూ॥ 2, 88, 871, గత సంవత్సరం వసూలు కాని మొత్తం రూ॥ 2,84 140 ఈవిషయంలో స్వయంగా శ్రద్ధవహించి, బకాయిల నన్నిటిని వెంటనే వసూలుచేయడానికి చర్య తీసుకోవాలని ప్రభుత్వం మునిసిపల్ కమిషనరును ఆదేశించింది

గృహయజమానులు తమ ఇళ్ళలో తప్పనిసరిగా పాకీదొడ్లు నిర్మించేట్లు చేయడానికి తీవ్రమైనకృషి జరగాలని గూడా ప్రభుత్వం ఉత్తరువు వేసింది. అవసరమైతే మ్రచాసు ఆరోగ్యచట్టంలోని నిబంధనలను వర్తింప చేయాలని ప్రభుత్వం కోరింది.

నివేదికలో పేర్కొన బడిన మునిసిపాలిటీల పరిపాలన బాగానే ఉన్నదని భావించడుతున్నది.

నివేదిక సంవత్సరంలో కడప జిల్లా బోర్డు 80వ పాఠశాలలను నిర్వహించింది, విద్యార్థుల సంఖ్య 47 787 నుంచి 49,925కు పెరిగింది. జిల్లాబోర్డు పాంతంలో ఇంకా 71,163 మంది పిల్లలకు విద్యా బోధన సౌకర్యాలు కల్పించ వలసి ఉన్నది నిర్బంధ ప్రాథమిక విద్యా పథకం క్రింద ఎక్కువ మంది పిల్లల విద్యా బోధకు యేర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. సెకండరీ పాఠశాలలలో యోగ్యతలు గల ఉపాధ్యాయులను నియమించి విద్యా బోధన ప్రమాణాలను హెచ్చించాలని జిల్లా బోర్డు ఆదేశించ బడింది.

నగరంలో నేడు

తెలుగు పండితులు శ్రీ కొబ్బూరి వెంకటానంద రాఘవరావు గారి మృతిపట్ల సంతాపాన్ని ప్రకటించటానికిగాను సుల్తాన్ బజారులోని శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో సాయంకాలం 6 గంటలకు సభ జరుగుతుంది. ఆచార్య కురుగంటి సీతారామయ్య గారు అధ్యక్షత వహిస్తారు.

○ ○ ○ ○

ఉస్మానియా యూనివర్సిటీ అర్ట్స్ కళాశాల ఉర్దూ సంఘం ప్రారంభోత్సవం మధ్యాహ్నం 12 30 గంటలకు జరుగుతుంది. రాష్ట్ర హోం మంత్రి శ్రీ కొండా వెంకటరంగా రెడ్డి ప్రారంభోపన్యాసం ఇస్తారు.

○ ○ ○ ○

అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా సాయంకాలం 6 గంటలకు సెంట్రల్ లో అపరేటివ్ యూనియన్ భవనంలో ఇండియన్ నేషనల్ థియేటర్ వారు, 'అడుగుజాడలు' అనే నాటకాన్ని ప్రదర్శిస్తారు.

హైదరాబాద్, నవంబర్ 4

ఆంధ్ర ప్రదేశ్‌లో యాత్రలు చేసేవారికి మార్గదర్శకంగా ఉండడానికిగాను అంతర్జాతీయ యాత్రికుల సమితి (ఇంటర్ నేషనల్ టూరిస్టు క్లబ్బు, సంస్థాపకుడు శ్రీ బి. ఎస్. గుప్తాగారు విక్టోరియల్ ఆంధ్రప్రదేశ్" అనే ఒక పవిత్ర గ్రంథాన్ని ప్రచురించారు.

అణ్వాస్త్ర పరీక్షల విరమణ సమస్య

అగ్రరాజ్య ప్రతినిధుల మూడవ సమావేశం

జెనీవా, నవంబర్ 4

అణ్వాస్త్ర పరీక్షల విరమణపై అగ్రరాజ్య ప్రతినిధులు నేడు మధ్యాహ్నం మూడవ సమావేశం జరిపారు.

